ప్రజాశక్తి


శుక్రవారం 24 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



CHIRRIKUPADU MLC.xlsx

et3

PART	Mandal_Name	NAME	LAST_NAME	RELATIONNAME	SEX
213	49-Jarugumalli	CHANDRALEKHA	gorantla	SUDHAKAR	M
326	49-Jarugumalli	CHANDRALEKHA	maddineni	RAVI	F
416	49-Jarugumalli	CHANDRALEKHA	NALAMOTHU	SUBBARAO	F
564	49-Jarugumalli	CHANDRALEKHA	UPPALAPATI	SRINIVASULU	M
670	49-Jarugumalli	CHANDRALEKHA	BAZAWADA	NARASIMHARAO	M
833	49-Jarugumalli	CHANDRALEKHA	medabalimi	CHINA MALAKONDAIAH	F
846	49-Jarugumalli	CHANDRALEKHA	KOLA	KOTAIAH	M
865	49-Jarugumalli	CHANDRALEKHA	dasari	NARASIMHARAO	M
913	49-Jarugumalli	CHANDRALEKHA	MENDA	PUNNAIAH	M
924	49-Jarugumalli	CHANDRALEKHA	thagaram	PEDA KOTAIAH	M
946	49-Jarugumalli	CHANDRALEKHA	thagaram	ISSACU	M
1322	49-Jarugumalli	CHANDRALEKHA	GUNDAPANENI	VENKATESWARLU	M

చంద్రలేఖ పేరుతో 13 మందికి ఉన్న ఓట్లు

ఒకే పేరుతో 13 మందికి ఓట్లు

- ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో తప్పిదాలు
- కలెక్టర్‌కు కొండపి ఎమ్మెల్యే ఫిర్యాదు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అక్రమాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. పరిశీలించే కొద్దీ ఇవి బయటకు వస్తున్నాయి. కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం, చిరుకూరపాడులో చంద్రలేఖ అనే మహిళా ఓటరు పేరుతో ఏకంగా 13 మంది ఓట్లు నమోదు చేశారు. ఒక మహిళ పేరుతో ఇంత మందికి ఓటు ఎలా ఇస్తారనేదీ క్షేత్రస్థాయిలో సిబ్బంది గుర్తించలేదు. ఈ విషయాన్ని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ బాలవీరాంజనేయస్వామి గురువారం నాడు కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. వెంటనే సవరించాలని కోరారు. అందరికీ తండ్రి పేర్లు, ఇంటి నెంబరు, ఇతర వివరాలు వేర్వేరుగానే ఉన్నాయి. కానీ జండర్ వద్ద మాత్రం ముగ్గురికి ఫిమేల్ అని, 10 మందికి మేల్ అని ఉంది. ఓటరు పేరు కిందనే అందరికీ అంటే 13 మందికి చంద్రలేఖ అనే పేరు ఉంది. వీటిని సరిచేయకుంటే ఆ గ్రామంలో 13 మందిలో ఒక్కరు తప్ప మిగతా వారెవరూ ఓటుకు అర్హులు కారు. ఎందుకంటే ఒకే పేరుమీద అందరూ ఉంటారు. అభ్యంతరాలు వస్తాయి. గొడవలకు కారణం కానుంది. తక్షణం అధికారులు ఈ తప్పిదాన్ని సరిచేయాల్సిన అవసరం ఉంది.

ప్రచారంలో పిడిఎఫ్ అభ్యర్థుల ముందంజ

- ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం
- అన్ని వర్గాల సమస్యలపై పిడిఎఫ్ వైఖరి వివరిస్తూ ముందుకు..
- పీలేరులో పర్యటిస్తున్న గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డి ప్రచారంలో ముందున్నారు. మూడు నెలల నుంచీ ఎన్నికల రంగంలోకి దిగారు. మూడు ఉమ్మడి జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే పర్యటించారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి మూడు జిల్లాల్లోని వందకుపైగా మండలా ల్లోనూ పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. గురువారం నాడు కడప జిల్లా, పీలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యంతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుసుకొని ఆయా వర్గాల సమస్య లపై పిడిఎఫ్ వైఖరి ఏమిటో స్పష్టంగా వివరిస్తున్నారు. డిమాండ్లను కూడా ముందుంచారు.



బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి

ఇప్పటివరకూ పిడిఎఫ్ పోరాటాల వల్ల సాధించిన ఫలితాలను చెబుతున్నారు. అనేక వర్గాల సమస్యలపై తమ వైఖరిని స్పష్టంగా చెబుతూ తాము గెలిచాక వాటి కోసం పోరాడ తామని హామీలు ఇస్తున్నారు. అన్ని వర్గాల నుంచి మంచి స్పందన వస్తోంది. ఉద్యమ అభ్యర్థులుగా ఆదరణ చూపుతున్నారు. ఇప్పటికే పిడిఎఫ్ అభ్యర్థులపై ఓటర్లలో ఓ మంచి గుర్తింపు ఉంది. మన కోసం పోరాడే అభ్యర్థులుగా అక్కున చేర్చుకుంటున్నారు. రాజకీయ పార్టీల తరపున నిలబడిన అభ్యర్థులు ఎటువంటి హామీలూ ఇచ్చే పరిస్థితి లేదు. ప్రలోభాలపైనే దృష్టి సారించారు. బెదిరింపులకు దిగుతున్నారు. ఓటేయకపోతే మీ అంతు చూస్తామనే ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి అభ్యర్థులకు ఎలా బుద్ధి చెప్పాలో ఓటర్లు మనసులో ఆలోచించుకుంటున్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు జనం సమస్యలను ఎజెండాగా తీసుకొని ముందుకు సాగుతున్నారు. పార్టీల తరపున పోటీ చేసిన అభ్యర్థులకు భిన్నంగానే ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి తమ వైఖరి ఎలా ఉంటుందో చెబుతున్నారు. వారి కోసం పలు డిమాండ్లను చెప్పి వివరిస్తున్నారు. ప్రైవేటు టీచర్ల కోసం పిడిఎఫ్ కొన్ని డిమాండ్లు ఉంచింది. ఈపిఎఫ్‌తో పాటు ఈహెచ్‌ఎస్, రూ.1000 కోట్ల నిధి ఏర్పాటు వంటివి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. వాటి పట్ల ప్రైవేటు టీచర్లలో మంచి స్పందన వస్తోంది. సచివాయల ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పైనా మాట్లాడుతున్నారు. అర్హత పరీక్ష పెట్టి చాలా మందికి ప్రమోషన్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, సర్వీసు రూల్స్‌ను రూపొందించాలని చెబుతున్నామని గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి చెబుతున్నారు. మండలాల్లో వివిధ కార్యాలయాల్లో పనిచేసే చిన్నచిన్న ఉద్యోగుల వేతనాలు, రెగ్యులరైజేషన్ వంటి సమస్యలపైనా మాట్లాడుతున్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎప్పటి నుంచో పోరాడుతున్నారు. మండలిలోనూ అనేక సార్లు ప్రస్తావించారు. ఉపాధ్యాయులకు సంబంధించి ప్రధానమైన డిమాండ్ సిపిఎస్ రద్దు. దీని కోసం పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు. ఎప్పటిలాగే పిడిఎఫ్ అభ్యర్థులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి అన్ని వర్గాలను కలుసుకుని మాట్లాడుతున్నారు. ఎటువంటి ఆర్భాటాలూ లేవు. ప్రచారం సాదాసీదాగా సాగుతోంది. నేరుగా వెళ్లి ఓటర్లను కలిసి మాట్లాడుతున్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు ప్రచారంలో ముందున్నారు.



అశోక్‌బాబు, వెంకయ్య గ్రూపుల మధ్య వాగ్వివాదం జరుగుతున్న దృశ్యం

వైసిపిలో భగ్గుమన్న విభేదాలు

▸ 6లో

కిరాయి గూండాలతో దాడి

ప్రియురాలే చేయించిందని బాధితుడి ఫిర్యాదు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

భార్యను విడిచి వేరొక మహిళతో సహజీవనం చేస్తున్న వ్యక్తిపై ఆర్థిక లావాదేవీల కారణంతో ప్రియురాలు కిరాయి గుండాలతో కిడ్నాప్ చేయించి దాడి చేయించిన ఘటన గురువారం మార్టూరు సమీపంలోని బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద వెలుగుచూసింది.




చికిత్స పొందుతున్న నాగరాజు

స్థానిక పోలీసులు, బాధితుడి కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా దరిశి పట్టణం, కురిచేడు రోడ్డులోని శివాజీనగర్ కు చెందిన వద్ది నాగరాజు పండ్ల వ్యాపారం నిర్వహిస్తుంటాడు. 15 సంవత్సరాల క్రితం వెంకటేశ్వరమ్మ తో వివాహం జరిగింది. ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కలరు. గత రెండు సంవత్సరాలుగా భార్యా పిల్లలను వదిలిపెట్టిన నాగరాజు విజయవాడలో న్యూట్రిషన్ ఫుడ్ సెంటర్ నడుపుతున్న మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ఒకే ఇంట్లో సహజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో గత కొద్దిరోజులుగా సదరు మహిళపై అనుమానం పెంచుకున్న నాగరాజు డబ్బులు విషయమై ఆమెతో తరచూ గొడవలు పడుతున్నాడు. నాగరాజు ప్రవర్తనతో విసిగిపోయిన సంతోష్ కుమారి కొద్ది రోజులుగా నాగరాజుకి దూరంగా ఉం టుంది. ఈ క్రమంలో ఎలాగైనా నాగరాజు బెడద వదిలించుకుందామని కిరాయి వ్యక్తు లతో ఒప్పందం కుదుర్చుకొని విజయవాడ బస్టాండ్ దగ్గరకు వస్తే మాట్లాడుకుందామని బుధవారం రాత్రి సంతోష్ కుమారి ఫోన్ చేయడంతో నాగరాజు అక్కడికి వచ్చాడు. అప్పటికే అక్కడ సిద్ధంగా ఉన్న అయిదుగురు వ్యక్తులు ఒక్కసారిగా నాగరాజు పై దాడి చేసి బలవంతంగా కారు ఎక్కించి మార్టూరు వైపు తరలించారు. కారులోనే నాగరాజుపై బ్లేడ్‌తో విచక్షణారహితంగా దాడి చేసి చిత్రహింసలకు గురిచేశారు. వీరు ప్రయాణిస్తున్న కారు మార్టూరు సమీపంలోని బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్దకు చేరుకోగానే నాగరాజును దించి సమీపంలోని పొలాల్లోకి తీసుకెళ్లి కర్రలతో విచక్షణారహితంగా తిరిగి దాడి చేశారు. మతి చెందాడు అనుకుని నాగరాజుని రోడ్డు ప్రక్కన పడవేసి దుండగులు అక్కడి నుంచి తాపీగా తమ వాహనంలో

▸ 2లో

ఆయుర్వేదం ముసుగులో అశ్లీలం.!

- ఫిజియోథెరఫీ పేరుతో మహిళలతో మసాజ్
- ప్రైవేటు ప్రాంతాలకు యువతులను పంపి వ్యాపారం
- పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో జరుగుతున్న చీకటి పనులు



ప్రజాశక్తి-చీరాల

వైద్యం కోసం వచ్చిన కొందరి బలహీనతలను అవకాశంగా తీసుకొని ఆయుర్వేద మసాజ్ సెంటర్ల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు తెరలేపారు. ఇటీవల కాలంలో సముద్ర తీరంలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ఆయుర్వేద సెంటర్ల పేరుతో ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి.. ఈ సెంటర్ల నిర్వాహకులు బయట రిసార్ట్స్ వంటి ప్రైవేటు ప్రాంతాలకు కూడా మహిళలను పంపిస్తూ వ్యాపారాలు చేస్తున్నారు. ఇదంతా అక్కడ బహిరంగ రహస్యమే. రెండో పట్టణ పోలీసు స్టేషన్‌కు కూతవేటులో బైపాస్ కేంద్రంగా ఓ ఆయుర్వేద మసాజ్ సెంటర్‌లోనూ ఈ నిర్వాకం జరుగుతోంది. చీరాల తీరప్రాంతం పర్యాటకంగా అభివద్ధి చెందుతోంది. ఈ క్రమంలో వివిధ దూరప్రాంతాల నుండి పర్యాటకులు చీరాలకు వస్తుంటారు. అలాంటి పర్యాటకులను ఆకర్షించేందుకు అనువైన అన్ని 'కళలను' ఈ ఆయుర్వేద మసాజ్ నిర్వాహకులు వేస్తున్నారు. తీర ప్రాంతంలో ఫ్లెక్సీలు కట్టి మరీ పర్యాటకులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఆయుర్వేద మసాజ్ సెంటర్ కదా అనుకుని ఫిజియోథెరపీ కోసం వెళ్లే వాళ్లకు అక్కడి బాగోతం ఆశ్చర్యం కలిగిస్తోంది. చీకటి గదుల్లో ఏర్పాటు చేసిన పరుపులతో కూడిన మంచాలు దర్శనమిస్తున్నాయి. అక్కడి వాతావరణం చూస్తే వ్యభిచార కేంద్రాలను తలపించే విధంగా ఉందంటూ అక్కడికి వెళ్లి వచ్చిన వారు చెబుతుండటం గమనార్హం. ఇదంతా రెండో పట్టణ పోలీసుస్టేషన్‌కు దగ్గరలో బైపాస్ రోడ్డులోనే జరుగుతున్నప్పటికీ పోలీసులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఆయుర్వేద పిజియోథెరఫీ సెంటర్ కదా అన్నట్లు వదిలేశారా... లేక మరేదైనా కారణం ఉందా? అనేది తెలియాల్సి ఉంది. ఆయుర్వేదం ముసుగులో నడుస్తున్న చీకటి కార్యకలాపాలపై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

ఎంఆర్‌పిఎస్ నుంచి అకారణంగా తొలగించారు

ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ



మాట్లాడుతున్న ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గత 28 సంవత్సరాలు మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తే మందకృష్ణ మాదిగ ఎలాంటి కారణం లేకుండా తనను పదవి నుంచి తొలగించాలరని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక సభ్యులు, రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆరోపించారు. మందకృష్ణ మాదిగ స్వార్థపూరిత నిర్ణయాలు ఎస్‌సి వర్గీకరణకు అడ్డంకిగా మారుతున్నాయని ఆరోపించారు. ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సి రిజర్వేషన్లను ఎ,బి,సి,డిలుగా వర్గీకరించాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ ఉద్యమం నాగులుప్పలపాడు మండలం, ఈదుమూడి గ్రామంలో ప్రారంభమైందన్నారు. గత 28 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం సాగిందన్నారు. ఎంఆర్‌పిఎస్ ఉద్యమం 1994లో మొదలై 1998 నాటికి వర్గీకరకణ సాధించుకున్నామని తెలిపారు. 1999 నుంచి 2004 వరకు వర్గీకరణ అమలు కావటంతో 22 వేల మందికి విద్యా, ఉద్యోగ అవకాశాలు అందాయన్నారు. 2004లో వర్గీకరణ రద్దైన వాటి నుంచి మాదిగ జాతి యువకులు, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు ఆత్మబలిదానాలతో కూడిన ఉద్యమాలను, వీరోచిత పోరాలు చేస్తున్న నేటికి వర్గీకరణ అంశం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మందకష్ణ మాదిగ చేసిన మతి లేని గతి లేని నిర్ణయాలతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఈ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. 2020లో వచ్చిన అరుణ్ మిశ్రా తీర్పు ప్రకారం సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంప్లీడ్ అవ్వాల్సిన అవసరం ఉందని, నేటి వరకు ఆ ప్రయత్నమే ప్రభుత్వం చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీ అగమ్యగోచరంగా ఉందన్నారు. బిజెపి కూడా అన్ని రాజకీయ పార్టీల్లా మాదిగలకు వాడుకోవాలని చూసిందని, వర్గీకరణ సమస్యను పరిష్కరించాలని ఆ పార్టీకి లేదన్నారు. తాను ఎమ్మెల్సీ సీటు కోసం ప్రయత్నాలు చేసినట్లు మంద కృష్ణ మాదిగ ఆరోపిస్తున్నారని, ఈ విషయమై చర్చించేందుకు వెళ్ళినా పట్టించుకోలేదన్నారు. ఈ సమావేశంలో ఈదుమూడి సంఘ పెద్దలు కొమ్మూరి సైమన్, కుమ్మూరి లక్ష్మయ్య, చీలి కోటయ్య, కొమ్మూరిబాబురావు, కొమ్మూరి ప్రభుదాసు, ఆదాం, రవి, మున్నంగి సుభాకులు, బక్కా లక్ష్మయ్య, మాడుగుల జడ్సన్, ఈదుమూడి అభివృద్ధి కమిటీ సభ్యులు, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ నాయకులు, ఎంఇఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

కిరాయి గూండాలతో దాడి..

(మొదటిపేజీ తరువాయి)

ఉడాయించారు. కొద్దీ సేపటికి తేరుకున్న నాగరాజు కేకలు వేయడంతో అటుగా వెళుతున్న వాహనదారులు గమనించి మార్టూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హైవే అంబులెన్స్ లో క్షతగాత్రుడి ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. తనతో సహజీవనం చేసిన సంతోష్ కుమారి తనపై కిరాయి గుండాలతో దాడి చేయించిందంటు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మార్టూరు ఎస్ఐ కోడూరు కమలాకర్ తెలిపారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

జగనన్న కాలనీ లేఅవుట్లలో గహనిర్మాణాలను ఉగాది లోపు పూర్తి చేయాలని ఎంపిడిఒ రాఘవేంద్ర తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో విఒఎలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలో 248 గహాల నిర్మాణం లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శీలం శ్రీనివాసరావు, ఎపిఎం సుధాకరరావు, సిసిలు లక్ష్మి ,.ఝాన్సీరాణి శ్రీనివాసులు ,రామాంజనేయులు, విఒఎలు పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలపరిషత్ కార్యాలయం వద్ద ఒంగోలు కిమ్స్ వైద్యశాల వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని వైసిపి తాళ్లూరు మండల ఇన్‌ఛార్జి మద్దిశెట్టి రవీంద్ర, ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా 300 మందికి బిపి, షుగర్, ఇసిజి పరీక్షలు నిర్వహించిన ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామాంజనేయులు, పిఆర్ఒ గురవయ్య, స్థానిక నాయకులు శ్రీనివాసరెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైపాలెం విద్యార్థినికి ప్రథమ బహుమతి



విద్యార్థిని అభినందిస్తున్న ఎంఇఒ, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఒంగోలు సెయింట్ జేవియర్ ఉన్నత పాఠశాల లో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో యర్రగొండ పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి లభించినట్లు ఎంఇఒ ఆంజనేయులు తెలిపారు. ప్రథమ బహుమతి సాధించిన షేక్ ఆసిఫా తబసుంను గురువారం అభినం దించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఆంజనేయులు మాట్లాడుతూ ఆసిఫా తబసుం ప్రెట్టి పాలినామియల్స్ అండ్ ఫన్ విత్ మేథమేటి అనే ప్రదర్శన ద్వారా జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు.ప్రాజెక్టు తయారీకి సహకరించిన ఉపాధ్యాయురాలు వి నాగమూర్తికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బీరెళ్ళ శామ్యూల్ జాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి

సైబర్ నేరాల పట్ల

అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-దర్శి

ప్రజలు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దర్శి డిఎస్‌పి వి. నారాయణస్వామిరెడ్డి తెలిపారు. స్థానిక సిఐ కార్యాలయం వద్ద పోలీసు సిబ్బందికి నేర నేరాల నియంత్రణపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి విలేకర్లతో మాట్లా డుతూ సైబర్ నేరాలు జరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్ వినియోగిం చేటప్పుడు ఓటిపిలు చెప్పవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకోటయ్య, ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE MVACT CUM II ADDL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD
O.P.NO. : 333 OF 2021

Between:
M.Prabhavathi and others ...Petitioners

AND

Shiak Nazeer and another ...Respondents

To,
1. Shaik Nazeer S/o. Nayab Rasool, R/o. 2-377, Rachurivari street, Pamur, Prakasham district- A.P. (Owner cum driver.).

Please take notice that the above petitioners has filed the case for grant of compensation for the death of M. Maladri, in a motor vehicle accident with vehicle Thoofan vehicle bearing No. **AP-27-TX-8279**, which occurred on **13-08-2020**, under the limits of P.S. Kanigiri.

The above case is posted to **24-03-2023**, at **10-30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
K. ANAND REDDY
D. VENKAT RAMANA
Counsels for the petitioner
F.NO. 212 , Jamuna Towers,
Malakpet, Hyderabad-500036

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఐ.ఎ. 1004/20
ఓ.ఎస్. 441/20

కుందురు అనంతలక్ష్మమ్మ ...... పిటీషనర్/వాది
వర్సెస్
తోట ఆదిలక్ష్మి వగైరాలు ..రెస్పాండెంట్స్/ప్రతివాదులు టు,
డి.3) కొమ్మినేని సుచరిత, భర్త: శ్రీకాంత్
ఫ్లాట్ నెం: 405, బృందావన్ అపార్ట్‌మెంట్స్
తోటవారి వీధి, మార్కాపురం టౌన్ అండ్ మండలం.
డి.4) యేలం సులక్షన, భర్త: లక్ష్మిపతి
ఇంటి నెం: 7-662-ఎల్-9, 6వ లైన్
శివాజినగర్, మార్కాపురం టౌన్ అండ్ మండలం.

అను మీకు పై నెంబరు పిటీషనర్ పరిహారం కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా మీ ఆక్షేపణలు విను నిమిత్తం కోర్టు వారు 13-03-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆ దినం మీరు ఉదయం 10:30 గంటలకు లాయరు ద్వారా గానీ లేదా స్వయముగా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విమర్శించి తీర్మానించ బడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: **13-03-2023** ఎం.వి.రామిరెడ్డి
మార్కాపురం అడ్వకేట్, మార్కాపురం
సెల్: **9866188373.**

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఐ.ఎ. 1054/20
ఓ.ఎస్. 440/20

కుందురు నారాయణరెడ్డి ...... పిటీషనర్/వాది
వర్సెస్
తోట ఆదిలక్ష్మి వగైరాలు ..రెస్పాండెంట్స్/ప్రతివాదులు టు,
డి.3) కొమ్మినేని సుచరిత, భర్త: శ్రీకాంత్
ఫ్లాట్ నెం: 405, బృందావన్ అపార్ట్‌మెంట్స్
తోటవారి వీధి, మార్కాపురం టౌన్ అండ్ మండలం.
డి.4) యేలం సులక్షన, భర్త: లక్ష్మిపతి
ఇంటి నెం: 7-662-ఎల్-9, 6వ లైన్
శివాజినగర్, మార్కాపురం టౌన్ అండ్ మండలం.

అను మీకు పై నెంబరు పిటీషనర్ పరిహారం కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా మీ ఆక్షేపణలు విను నిమిత్తం కోర్టు వారు 13-03-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆ దినం మీరు ఉదయం 10:30 గంటలకు లాయరు ద్వారా గానీ లేదా స్వయముగా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విమర్శించి తీర్మానించ బడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: **13-03-2023** ఎం.వి.రామిరెడ్డి
మార్కాపురం అడ్వకేట్, మార్కాపురం
సెల్: **9866188373.**

ప్రజాశక్తి
శుక్రవారం 24 ఫిబ్రవరి 2023

విచారణ దశలో ఉన్న..

కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో గంజాయిని కట్టడిచేసేందుకు నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం బాపట్ల జిల్లా ఎస్‌పి క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో ఎస్‌పి నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో స్పందన పిటిషన్లు, పోక్సో కేసులు, గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, 174 సిఆర్‌పిసి కేసులు, మిస్సింగ్ కేసులు, సర్కిల్ క్రైమ్ పార్టీల పనితీరు, గంజాయి, నాటుసారాల కట్టడికి తీసుకోవలసిన చర్యల గురించి ఎస్‌పి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ దిశ కాల్స్, 112, 100 వంటి అత్యవసర కాల్స్‌కు తక్షణం స్పందించాలన్నారు. వెనువెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. కాల్ వచ్చిన సమయం, అధికారి ఘటన స్థలానికి చేరుకున్న సమయాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. అత్యవసర కాల్స్ పట్ల అలసత్వం



నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

వహించే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులను హెచ్చరించారు. గంజాయి విక్రయించే వారు ఎక్కువగా విద్యార్థులు, యువతనే లక్ష్యంగా చేసుకొని గంజాయిని విక్రయిస్తున్నారన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించి వారి విలువైన భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. కనుక జిల్లా పోలీస్ అధికారులు గంజాయిని కట్టడి చెయ్యడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. పోక్సో కేసులలో విచారణ వేగవంతం చేయాలన్నారు. 60 రోజులలోపు విచారణ పూర్తి చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. నేర సమీక్ష సమావేశం ముగిసిన అనంతరం జిల్లాలో నేర ఛేదనలో, లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్‌పి పి మహేష్, డిసిఆర్బి డిఎస్పి జి లక్ష్మయ్య, బాపట్ల, రేపల్లె సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ ఏ శ్రీనివాస రావు, టి మురళీకృష్ణ, ఎస్సీ – ఎస్టీ సెల్ డిఎస్పి ఏవి రమణ, డిఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ శ్రీనివాస్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ పి బాలమురళీకృష్ణ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం మురళీకృష్ణ, జిల్లాలోని ఇన్‌స్పెక్టర్స్, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు, డిపిఓ అధికారులు పాల్గొన్నారు.



మృతి చెందిన యువకుడు

మనస్తాపంతో యువకుడు బలవన్మరణం

ప్రజాశక్తి-చీరాల: మనస్తాపంతో యువకుడు బలవన్మరణం చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని వాడరేవు సముద్రతీరంలో చోటుచేసుకుంది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాడరేవు గ్రామానికి చెందిన ఎరిపిల్లి ఆనంద్(24) అదే గ్రామానికి చెందిన యువతితో ప్రేమలో పడ్డాడు. అమెను వివాహం చేసుకుంటానని కుటుంబ సభ్యులను కోరాడు. అయితే ఆమె అతనికి సోదరి వరస కావడంతో పెళ్లికి కుటుంబ సభ్యులు నిరాకరించారు. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన ఆనంద్ గురువారం ఉదయం వాడరేవు – రామాపురం సుమద్రతీరంలో పురుగుల మందు తాగి బలవన్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఇదే తరహాలో ఇటీవల చీరాలలో ప్రియురాలు. కారంచేడులో ప్రియుడు మృతిచెందిన సంఘటన చోటుచేసుకోవడం విశేషం.

రోటరీ ఆధ్వర్యంలో పాటల పోటీలు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో యువజన వారోత్సవాల్లో భాగంగా 4 మండలాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతిని బి యోగీశ్వరి బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నాగులపాలెం, ద్వితీయ బహుమతి ఎస్ కృపావర్షిణి, ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూలు పర్చూరు, తృతీయ బహుమతి ఎన్ సాయి సుజిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్వర్ణ, కన్సోలేషన్ బహుమతి బి సిరి (నాగులపాలెం), షేక్ మోతి (పర్చూరు) అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు, కెఎస్‌ఆర్‌కె ప్రసాదు, దండా శ్రీనివాసరావు, పాబోలు ఉదయ భాస్కర్, పంబి సదానందరెడ్డి, భవనం రాజగోపాల్‌రెడ్డి, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోట హరిప్రసాద్, పి గిరిజాకుమారి, కోమటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా పివిఎస్ ప్రసాదు, చల్లా కుమార్‌లు వ్యవహరించారు. అనంతరం విజేతలకు, న్యాయనిర్ణేతలకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.



పాటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బావాజీపాలెం నుంచి సైన్యంలోకి..

ప్రజాశక్తి-నిజాంపట్నం

రేపల్లె నియోజవర్గంలోని బావాజీపాలెం నుంచి యువకులు తరతరాలు నుంచి ఆర్మీలో చేరుతున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. గురువారం బావాజీ పాలెం గ్రామంలో గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన ఆర్మీ డే వేడుకల్లో మోపిదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిజాంపట్నం మండలం బావాజీపాలెం తన సొంత మండలం నిజాంపట్నంలో ఉండటం తనకెంతో గర్వకారణమని తెలిపారు. మండలంలోని బావాజీ పాలెం పంచాయతీలో బావాజీపాలెం గ్రామానికి చెందిన ముస్లిములు ఎక్కువగా దేశ రక్షణకై ఆర్మీలో చేరి దేశ ప్రజలకు ఎంతగానో సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా మీకు అందుబాటులో ఉండి తెలియపరిచిన వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల, వెంకట హరినాథ్ బాబు, జడ్పిటిసి నర్ర సుబ్బయ్య, సోల్జర్స్, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



బాజీపాలెంలో ఆర్మీ డే సెలబ్రేషన్ నిర్వహించిన సోల్జర్స్

ఈ క్రాప్ నమోదు త్వరగా చేయాలి: ఎంపీడీవో

ప్రజాశక్తి-పంగులూరు

ఈ క్రాప్‌లో ఇంకా నమోదు చేయించుకొని రైతులను వెంటనే నమోదు చేయాలని ఎంపిడిఒ రమణమూర్తి అన్నారు. వార తనిఖీలో భాగంగా గురువారం పంగులూరు మండలంలోని కోటపాడు గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి విత్తన అమ్మకపు రికార్డులను పరిశీలించి, ఈ క్రాప్ బుకింగ్, పెండింగ్ వివరాలు పరిశీలించారు. నమోదు చేయించుకోనివారు ఎవరైనా ఉంటే వెంటనే ఈ క్రాప్‌లో నమోదు చేయాలని వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ముందుగా మండల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, రికార్డులను మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను, మెనూను పరిశీలించారు. తరువాత సొంత స్థలాలలో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈ నెలాఖరు కల్లా నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, ఆర్బీకె సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న బస్సు

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాల మండల పరిధిలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డు తుమ్మలబైలు ఎకో టూరిజం సమీపంలో ఏపి 39 టికె 5339 నెంబర్ గల ప్రైవేటు బస్సు డివైడర్‌ను ఢీకొంది. బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ చాకచక్యంతో బస్సును నిలిపివేశాడు. దీంతో ఎవరికీ ప్రమాదం జరగలేదు. వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దోర్నాల ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు.



ప్రమాదానికి గురయిన బస్సు



క్షతగాత్రులను తరలిస్తున్న స్థానికులు

ఆటో బోల్తా-కూలీలకు గాయాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

కూలి పనులకు వెళ్లి వస్తూ కుక్క అడ్డం రావడంతో ఆటో బోల్తా కొట్టిన ప్రమాదంలో పలువురు మహిళా కూలీలకు గాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం 2గంటల సమయంలో నాగులుప్పలపాడు మండలానికి చెందిన పలువురు మహిళలు మద్రిపూడి మండలంలో కూలి పనులకు వెళ్లి వస్తున్నారు. చీమలమద్రి దగ్గరకు వచ్చేసరికి ఒంగోలు–కర్నూలు రోడ్డుపై ఆటోకు కుక్క అడ్డొచ్చింది. అదుపు తప్పిన ఆటో రోడ్డు పక్కన బోల్తా కొట్టింది.ర్పమాదంలో పలువురు మహిళా కూలీలకు గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను 108లో చికిత్స కోసం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసుస్టేషన్‌కు ఎలాంటి సమాచారం అందలేదు.

అనుమతులు లేకుండా విగ్రహాల నిర్మాణం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలు బౌద్ధ స్తూపం ఎదురుగా బుధవారం గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి చేతుల మీదుగా ప్రముఖుల విగ్రహాలకు భూమిపూజ చేశారు. కానీ ఈ విగ్రహ నిర్మాణాలకు ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండానే ఏర్పాటు చేస్తున్నారని గ్రామస్థులు ఆక్షేపిస్తు న్నారు. ఈ విగ్రహాల ఏర్పాటు ప్రాంతంలో భట్టిప్రోలు గ్రామ ప్రధాన మురుగు కాలువ పారుతూ ఉంటుంది. అధిక వర్షాల సమయంలో మురుగు కాలువ ఎగతట్టి గ్రామంలోకి మురుగు ప్రవేస్తుందని, అలాంటింది విగ్రహాలు ఏర్పాటు చేస్తే మరింత మురుగు సమస్య జటిలమౌతుందని వ్యాఖ్యానిస్తున్నారు. విగ్రహాల నిర్మాణానికి గ్రామ పంచాయతీ తీర్మానం చేసినప్పటికీ ఆ స్థలం ఆర్‌అండ్‌బికి చెందినది కావటంతో ముందుగా ఆ శాఖ అనుమతులు కూడా పొందాల్సి ఉంది. కానీ ఆర్‌అండ్‌బి శాఖ ఎలాంటి అనుమతి ఇవ్వలేదని ఏఈ కృష్ణారావు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల నుంచి అనుమతి పొందాల్సిఉందని, ఆ ప్రాంతంలో విగ్రహ నిర్మాణాలు చేపట్టారదని, దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఆర్‌టిఒ ప్రసన్న లక్ష్మి

ఆర్‌టిఒ తనిఖీలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు: వాహనాలకు సరైన పత్రాలు లేకుండా రోడ్లపై తిప్పితే చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా ఆర్‌టిఒ ప్రసన్న లక్ష్మి తెలిపారు. బుధవారం భట్టిప్రోలులో చేపట్టిన వాహన తనిఖీలలో రూ.1.60 లక్షల అపరాధ రుసుము వసూలు చేసినట్లు ఆమె వెల్లడించారు. ముఖ్యంగా డెల్టా ప్రాంతంలో వాహన రిజిస్ట్రేషన్లు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయని తప్పనిసరిగా సరైన పత్రాలు పొందాలని సూచించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలు వీరే

ప్రజాశక్తి-బాపట్ల: బాపట్ల జిల్లా స్థాయిలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజేతను ఎంపిక చేసినట్టు డిఇఒ పివిజె రామారావు తెలిపారు. పర్యావరణ అనుకూల పదార్థాలు అనే అంశంపై ప్రథమ స్థానం యు కుసుమ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పందిళ్లపల్లి, వేటపాలెం మండలం), ద్వితీయ స్థానం షేక్ మహమ్మద్ ఖుర్షీద్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మాయపాలెం), ఆరోగ్యం పరిశుభ్రత అంశంపై ప్రథమ స్థానం కె పూజితశ్రీ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేదరమెట్ల), ద్వితీయ స్థానం ఎస్‌వి పార్థసాయి, (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాయపాలెం) సాధించారు. సాఫ్ట్‌వేర్ మ్యాపులు ఎం నాగలక్ష్మి (జిల్లా పరిషత్ హైస్కూల్, యాజలి) ఈశ్వర్ బ్రహ్మర్షి, (జడ్పీ హైస్కూల్ కొల్లూరు), పర్యావరణం వాతావరణం మార్పులు జె నవీన్ (జెడ్పీ హైస్కూల్ పెరవలి) ఐ గౌతమి, (జడ్పీ హైస్కూల్ మక్కెనవారిపాలెం), గణిత నమూనాలు, ఎం జ్ఞాన గోపి, (జడ్పీ హైస్కూల్ బొబ్బర్లంక), వై జ్యోతి దుర్గ, (జడ్పీ హైస్కూల్, యర్రంవారిపాలెం).

– కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్వహించే అటల్ టింకరింగ్ ప్రత్యేక తరగతులు విభాగంలో సాయి కౌశిక్ (జడ్పీ హైస్కూల్ బాలురు కొల్లూరు), జి రవీంద్ర (జడ్పీ హైస్కూల్ యడ్లపల్లి) ప్రథమ, ద్వితీయ విభాగాల్లో నిలిచారు. విద్యాశాఖ నిర్వహించిన విద్యా వైజ్ఞానిక నిర్వహణకు పైనం రంగారెడ్డి, ఏ మల్లికార్జునరావు, వి రాధాకృష్ణం రాజు, ఎం దశరథ మహారాజు, దాసరి విజయమ్మ సహకారాలు అందించారని డీఈవో తెలిపారు.



సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

సుబ్బారావు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ లింగిశెట్టి సుబ్బారావు చిత్రపటానికి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పూలమాలలు వేసినివాళులర్పించారు. సుబ్బారావు కుటుంబ సభ్యులను పలకరించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుబ్బారావుతో తనకు ఉన్న బంధాన్ని నెమరువేసుకున్నారు. ఆయన వెంట నాయకులు షేక్ జమాలుద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కృష్ణ, కాసా అశోక్, కొండ్రగుంట శివనాగేశ్వరరావు, న్యాయవాది కొండ్రగంటి సుబ్బారావు, తోట శివనాగేశ్వరరావు తదితరులు వెంట ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న బృంద సభ్యులు

సేవా కార్యక్రమాల్లో రోటరీ ముందంజ

ప్రజాశక్తి-చీరాల

సేవా కార్యక్రమాలలో రోటరీ క్లబ్ అన్నివేళలా ముందంజలో ఉంటుందని అధ్యక్షులు డాక్టర్ బాబూరావు అన్నారు. రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ 118వ వార్షికోత్సవం చీరాల క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్ఆర్పిఎం పాఠశాల మైదానంలో క్లబ్ ప్రతినిధులు కలిసి కేకును కోసి పంచిపెట్టారు. క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను తెలిజేశారు. కార్యక్రమంలో బాల వెంకటేశ్వరరావు, అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, చీరాల కృష్ణమూర్తి, తిరుపతిరావు, వాకర్స్ పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న వ్యకాస నాయకులు

సంతమాగులూరులో కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-సంతమాగులూరు

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. గురువారం సంతమాగులూరులో పలువురు పట్టభద్రులను, స్కీం వర్కర్లు, ప్రభుత్వ కార్యాలయాలలోని ఉద్యోగులను కలుసుకొని, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలని కోరారు. పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు వల్ల ఆమోదయోగ్యమైన, గౌరవప్రదంగా సమాజానికి జవాబుదారీగా ఉంటుందని తంగిరాల తెలిపారు.

వెల్లటూరు వైద్యశాలలో సమీక్ష

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రాష్ట్ర స్థాయి అధికారులకు పరిశీలన చేపట్టి సిబ్బందితో సమీక్షించారు. వైద్యులు రామలక్ష్మి ఆధ్వర్యంలో 26 మంది గర్భిణులకు హెచ్‌బి టెస్ట్‌లు నిర్వహించారు. వైద్యశాల పరిధిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డేటా మేనేజర్ లక్ష్మణ్, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

శభాష్ అంగన్‌వాడీ

- చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు చేదోడు
- రంచనుగా పౌష్టికాహారం అందజేత
- భావితరాలకు బాటలు వేస్తున్న 'పిండి బడి'

ప్రజాశక్తి-పంగులూరు

గర్భిణులను, బాలింతలను, చిన్నారులను, పాఠశాలకు పిలిచి వారికి కావలసిన భోజనాన్ని వండి వారికి వడ్డించి, వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తగిన సూచనలు, సలహాలు ఇస్తూ, పిల్లలకు అక్షరాలు నేర్పుతూ వారి భావి జీవితానికి బాటలు వేస్తున్న బయట మంజులూరు అంగన్‌వాడీ కేంద్రం, స్థానికుల మన్ననలను పొందుతూ 'శభాష్' అనిపించుకుంటోంది. అంగన్‌వాడీలు ప్రజల విశ్వాసం చూరగొనే విధంగా పనిచేస్తున్న ఈ అంగన్‌వాడీ కేంద్రాన్ని, ఇటీవల 'ప్రజాశక్తి' పరిశీలించింది. మండలంలోని బయట మంజులూరు దళిత కాలనీలో ఉన్న, ఈ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్‌గా కోలాహలం నాగ శిరోమణి, ఆయాగా పెనమల పరమగీత పనిచేస్తున్నారు. ఇక్కడ చిన్న పిల్లలు 16 మంది ఉన్నారు. గర్భిణులు పదిమంది, బాలింతలు 13 మంది ఉండగా ఈ కేంద్రం పరిధిలో కిశోర బాలికలు 25 మంది ఉండటం విశేషం. గర్భిణులకు నెలకు రాగి పిండి ఒక కేజీ, అటుకులు ఒక కేజీ, జొన్నపిండి ఒక కేజీ, చిక్కిలు 250 గ్రాములు, ఖర్జూరాలు 250 గ్రాములు, బెల్లం 250 గ్రాములు, వీటితోపాటు ప్రతిరోజూ వీరికి అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం, 200 గ్రాముల పాలు, ఒక గుడ్డు, రెండు రకాల కూరలతో భోజనం పెడుతున్నారు. బాలింతలకు కూడా ఇదే అమలు జరుగుతుంది. ఇక చిన్న పిల్లలకు ఉదయం 9 గంటలకు ఉడకబెట్టిన గుడ్డు, 11:30 గంటలకు భోజనం, సాయంత్రం మూడు గంటల సమయంలో 100 గ్రాముల పాలు, అందిస్తున్నట్లు టీచర్ నాగశిరోమణి తెలిపారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వయసులోపు పిల్లలకు రెండున్నర కిలోల బాలామృతం, 25 గుడ్లు, రెండున్నర లీటర్ల పాలు ఇంటికి ఇస్తామని తెలిపారు. ప్రీ ప్రైమరీ 1,2, పుస్తకాలతో పిల్లలకు పాఠాలు చెబుతామని, మధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వరకు పిల్లలందరినీ నిద్రపుచ్చుతామని ఆమె తెలిపారు. అనేక రకాలైన ఆట వస్తువులు తమ కేంద్రంలో ఉన్నాయని, వాటి ద్వారా పిల్లలను ఆట్లాడిస్తూ ఉంటామని, ప్రతినెల 1 నుంచి 5వ తేదీ లోపు పిల్లల బరువులు తీస్తామని, 104 వాహనం దగ్గరకు పిల్లల్ని తీసుకువెళ్లి పరీక్షలు చేయిస్తామని చెప్పారు. జలుబు, దగ్గు లాంటివి ఏమైనా ఉన్నా తమ వద్ద సిరప్‌లు ఉన్నాయని, వాటిని పిల్లలకు అందిస్తామని తెలిపింది. కిషోర్ బాలికలకు రక్తహీనత రాకుండా, శరీరానికి కావలసిన బలాన్ని చేకూర్చే ఐరన్ టాబ్లెట్లు వారంలో రెండు రోజులు ఇస్తామన్నారు. ప్రతి రోజూ తమకు క్రమం తప్పకుండా మంచి భోజనం పెడుతూ, ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు చేస్తూ, టీచర్ నాగ శిరోమణి తమ పట్ల అభిమానం చూపుతోందని బాలింత తాతపూడి రాజకుమారి, గర్భిణి తాళ్లూరి అఖిల తెలిపారు.





అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు భోజనం పెడుతున్న దృశ్యం, బాలింతలు, గర్భిణులతో మాట్లాడుతున్న అంగన్‌వాడీ టీచర్

ఆరోగ్యపరంగా పిల్లల్ని జాగ్రత్తగా చూస్తున్నాం అంగన్‌వాడీ టీచర్ నాగశిరోమణి



తల్లిదండ్రులు ఎక్కువగా నిరక్షరాస్యులు కావడం వలన పిల్లల ఆరోగ్యాలను కూడా తాము జాగ్రత్తగా చూడాల్సివస్తోంది. ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యాలను కూడా పర్యవేక్షిస్తున్నాం. నిరంతరం చిన్నారులకు ఎలా ఉందనేది గమనిస్తూనే ఉన్నాం. గర్భిణులు, బాలింతలకు పుష్టికరమైన ఆహారం అందించడమే కాకుండా వారికి సలహాలు సూచనలు అందిస్తున్నాం. స్థానిక కాలనీ ప్రజలతో పాటు అధికారుల సహకారం బాగుంది.

చిన్నారులను ఇళ్లకు వెళ్లి తీసుకొస్తా అంగన్‌వాడీ ఆయా పరమగీత



ఉదయం 8:30 గంటల నుంచి ప్రతి చిన్నారి ఇంటికి వెళ్లి వాళ్ళని ఎత్తుకొని స్కూల్‌కి తీసుకొస్తాను. భోజనం పరిశుభ్రంగా, రుచికరంగా ఉండటం వలన అందరూ చక్కగా తింటారు. సాయంత్రం అందర్నీ ఇళ్లకు తీసుకెళ్లి అప్పజెప్పి వస్తాను. టీచర్ నాగశిరోమణి సహకారం తనకు ఉండటం వలన విధులు సక్రమంగా నిర్వహించగలుగుతున్నాను.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపీ మోపిదేవి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

గ్రామ పంచాయతీల పరిధిలోని సమస్యల పట్ల ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని పరిష్కరించాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణరావు అన్నారు. చెరుకుపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరయిన ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ రానున్న వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేరకు కాలువల ద్వారా వచ్చిన నీటిని చెరువులకు మళ్లించి మంచినీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు, గ్రామ సర్పంచులకు ఆయన సూచించారు. పలు గ్రామాలలో కరెంటు స్తంభాల కొరత ఉందని, శివారు ప్రాంతాలకు విద్యుత్ స్తంభాలు వేయాలని పలువురు గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత త్వరగా ఆదేశించారు. మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు మద్రివాడ వెంకట పావని, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, ఎంపీడీవో బి శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి

ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు విద్య, వైద్యం

ప్రజాశక్తి-రేపల్లె

బాపట్ల జిల్లా పరిధిలోని సమగ్ర శిక్ష మరియు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతినెల ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ నాగేంద్రమ్మ తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల భవిత స్కూల్‌లో చదువుకుంటున్న ప్రత్యేక అవసరాలు గల మానసిక వైకల్యం కలిగిన పిల్లలకు ఉచిత వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ నాగేంద్రమ్మ మాట్లాడుతూ పిల్లలకు పుట్టుకతో వచ్చిన వైకల్యం పట్ల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల పిల్లలను అన్ని విధాలా ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఎంఈఓ నవీన్ కుమార్ మాట్లాడారు. అనంతరం ఎంఆర్ఎస్ కిట్లను పిల్లలకు అందజేశారు. ఈ శిబిరంలో డాక్టర్ లాస్య, ప్రిన్సిపల్ అనురాధ, సైకాలజిస్ట్ డాక్టర్ నాగబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కో-ఆర్డినేటర్ నాగేంద్రమ్మ

మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే ఫిర్యాదు చేయండి: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు మీరు ఉన్న చోటు నుంచే 8978777833 వాట్సాప్ నెంబర్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చునని జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. గురువారం బాపట్ల జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో బాపట్ల పట్టణ పోలీసు అధికారులు ఐటి కోర్ సిబ్బంది సహకారంతో ట్రేస్ చేసిన 13 మొబైల్ ఫోన్‌లను బాధితులకు జిల్లా ఎస్పి అందజేశారు. బాపట్ల జిల్లా ఏర్పాటు జరిగిన తరువాత, అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మొబైల్ ఫోన్‌లు పోయినట్లు ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిచేందుకు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను ట్రేస్ చేయడానికి జిల్లాలోని ఐటి కోర్ సిబ్బందితో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుల కోసం ప్రత్యేక సర్వీస్ పిటిషన్‌లు అందుబాటులో ఉంచారు. ఇంకా వేగంగా బాధితులు పోలీస్ స్టేషన్‌కు రాకుండా వారు ఉన్న చోటు నుంచి ఫిర్యాదు చేసే విధంగా 8978777833 అనే వాట్సాప్ సర్వీస్ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రయాణ సమయంలో, రద్దీగా ఉండే ప్రదేశాల్లో, బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో, తిరునాళ్ళ మరియు సినిమాహాలు వంటి ప్రదేశాలలో తమ మొబైల్ ఫోన్లను, విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం వల్ల కేవలం ఆస్తి నష్టమే కాకుండా దానిలో ఉన్న విలువైన సమాచారం కూడా పోయే ప్రమాదం ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో సైబర్ నేరాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు. కాబట్టి ప్రజలందరూ విజ్ఞులై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే 8978777833 వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ చేసి దానిలో వచ్చిన ఫారంలో మీ మొబైల్‌కు సంబంధించిన వివరాలు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి పి మహేష్ , బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి కృష్ణయ్య, బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రఫీ పాల్గొన్నారు.



ట్రేస్ చేసిన 13 మొబైల్ ఫోన్‌లను బాధితులకు అందజేసిన ఎస్‌పి వకుల్ జిందాల్

భద్రతా నిబంధనలతో ప్రమాదాల కట్టడి

ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు

ప్రజాశక్తి-టంగుటూరు

నిరంతరం భద్రతా నిబంధనలను పాటించడం ద్వారా రహదారి ప్రమాదాలను కట్టడి చేయవచ్చని ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు తెలిపారు. జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సూరారెడ్డిపాలెం ఐఒసి, బిపిసిఎల్ యూనిట్ల ప్రాంగణంలో ఆఫ్ సైట్ మాక్ ఎక్సర్ సైజ్‌ను ఆర్‌డిఒ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పెద్ద ట్యాంకర్ నుంచి పెట్రోల్ లీక్ అయి ఆవిరి రూపంలో గాలిలో పక్కనే ఉన్న బిపిసిఎల్ యూనిట్ వైపు వెళ్లి బిపిసిఎల్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లుగా మాక్ డ్రిల్ సష్టించారు. ఇంతలో పక్కనే ఉన్న ఓ హోటల్ లో వెలిగించిన అగ్గిపుల్లతో మంటలు చెలరేగి పక్కనే అన్ లోడ్ చేస్తున్న ఆయిల్ ట్యాంకర్‌కు అంటుకున్న మంటలను అదుపు చేసినట్లుగా క్షేత్ర స్థాయి ప్రదర్శన చేశారు. పూర్తిస్థాయి పరికరాలతో అగ్నిమాపక, ఎన్‌డిఆర్ఎ బందాలు రంగంలోకి దిగి మంటలను అదుపు చేశాయి. అస్వస్థతకు గురైన వారిని అంబులెన్స్‌లో ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించే సన్నివేశాలను మాక్ డ్రిల్ లో చేపట్టారు. అనంతరం తూర్పునాయుడుపాలెం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్‌డిఒ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో ఆయా యూనిట్లలోని సిబ్బందికి సహాయక చర్యలకు ఆటంకం కలగకుండా సహకరించేలా చేపట్టిన ఈ మాక్ డ్రిల్ ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ పరమేశ్వర రావు, ఎన్‌డిఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ శివకిరణ్, పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్‌పి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ అజిత, సూరారెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి కిషోర్ బాబు, విద్యుత్ శాఖ అధికారులు, ఐఒసిఎల్, బిపిసిఎల్, భగీరథ కెమికల్ ఫ్యాక్టరీ సిబ్బంది తదితకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ విశ్వేశ్వరావు



మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న సిబ్బంది

కార్మికులకు వేతన బకాయిలు ఇవ్వాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థలో పనిచేసే కోవిడ్ కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం నిర్ణయించిన వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి. కొండారెడ్డి కోరారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) సమావేశం కె. సామ్రాజ్యం అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ చనిపోయిన కార్మికుల బదులు వారి కుటుంబసభ్యులను విధుల్లోకి తీసు కోవాలన్నారు. అనారోగ్యంగా బాధపడుతున్న కార్మికుల బదులుగా వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిం చాలన్నారు. నగర జనాభాకు అనుగునంగా కార్మికులను నియమించాలని కోరారు. గతంలో నిర్వహించిన హౌస్ సర్వే లో తప్పిదాలు ఉన్నాయని,మళ్లీ ఇప్పుడు సర్వే నిర్వహించి కార్మికులకు పని విభజన చేయాలని కోరారు. ఒంగోలు మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా మారిన తరువాత విలీన గ్రామాలు కలిసి కార్మికులపై పనిభారం పెరిగిందన్నారు. నగర జనాభాకు అనుగునంగా కార్మికుల సంఖ్యను కనీసం 1500కు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నగర వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ శ్రీనివాసరావు, యూనియన్ నగర కార్యదర్శి యు. రత్నకుమారి, నాయకులు బందిల్ల సుబ్బారావు, రంపతోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జివి. కొండారెడ్డి

నూరు శాతం పన్నులు వసూలు చేయాలి

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గుంటూరు రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మార్చి నెలాఖరుకు జిల్లాలోని అన్నీ మున్సిపాలిటీలలో 100 శాతం పన్నులు వసూలు చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గుంటూరు రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసులు కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు మున్సిపాలిటీల వారీగా పన్నుల వసూళ్ల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌డి మాట్లాడుతూ వందశాతం పన్నుల వసూళ్ల బాధ్యతను కమిషనర్లు సవాళ్లుగా తీసుకోవాలని సూచించారు. పెండింగ్ పన్నులు వసూలు చేసేందుకు సచివాలయ అడ్మిన్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు పన్నుల వసూళ్లకు సంబంధించిన వివరాలను ఆర్‌డి కార్యాలయానికి నివేదించాలని సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డి శ్రీనివాసులు



ఐశ్వర్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కొనకనమిట్ల విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఈ నెల 22న ఒంగోలు సెయింట్ జేవియర్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. మేథమెటికల్ మోడలింగ్ విభాగంలో కొనకనమిట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పొదిలి ఐశ్వర్య, గైడ్ టీచర్ కె.పద్మజ తయారు చేసిన వివిధ ఆకతుల ఉపరితల వైశాల్యాలు కనుగొనే విధానం అనే ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో తతీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.రామాంజనేయులు అధ్యక్షతన గురువారం అభినందన సభ నిర్వహించారు. సభలో ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు మాట్లాడుతూ తమ పాఠశాలకు జిల్లా స్థాయిలో తతీయ బహుమతి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సీనియర్ బయోలాజికల్ ఉపాధ్యాయులు మరియు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి గురుస్వామి మాట్లాడుతూ ప్రాజెక్టును రూపొందించేందుకు విద్యార్థినులు పొదిలి ఐశ్వర్య, నల్లపు మనోహర్, గైడ్ ఉపాధ్యాయులు కె.పద్మజ, కెజమల్లేశ్వరి అద్భుతమైన నైపుణ్యత చూపించారన్నారు. గైడ్ టీచర్ మార్ట్ కె.పద్మజ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిజజీవితంలో ఇంటి నిర్మాణంలో గోడలకు ప్లాస్టరింగ్ చేయించుటకు, రంగులు వేయించుటకు, నీళ్లతొట్లు నిర్మించుటకు, తక్కువ ప్రదేశంలో ఎక్కువ పరిమాణం గల భవనాలు నిర్మించుటకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.రామారావు, జట్ల రవికుమార్, యుద్ధం శ్రీనివాసులు, నారాయణరెడ్డి, కె.మల్లేశ్వరి, మనోరమ సుభాషిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా సైదా

ప్రజాశక్తి-కురిచేడు

వైసిపి అధిష్టానం ప్రకటించిన అనుబంధ సంఘాల బాధ్యతల్లో కురిచేడు చెందిన ఇద్దరికి ప్రాధాన్యత లభించింది. ఈ పాటికే రాష్ట్ర ఫిషరీస్ సంస్థకు సలహాదారుగా పనిచేస్తున్న షేక్ సైదాకు వైసిపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడిగా జి.దేవ ప్రసాద్‌ను నియమించారు. తమ నియాకమానికి కృషి చేసిన దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, మండల పరిధిలోని వైసిపి నాయకులకు పేరు పేరున వారు కృతజ్ఞతలు తెలిపారు.



షేక్ సైదా



దేవప్రసాద్



రికార్డులు చూస్తున్న జేడి బేబిరాణి

రైతు భరోసా కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ రైతు భరోసా కేంద్రం -3ని పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబిరాణి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బేబి రాణి మాట్లాడుతూ పశుపోషకులకు సబ్సిడీపై టిఎంఆర్, కిసాన్ క్రెడిట్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న సేవలు, పథకాల గురించి రైతులకు వివరించాలన్నారు. రాబోయే వేసవి కాలంలో పశువులకు గడ్డి కొరత తీర్చేందుకు ప్రభుత్వం రూ.395 విలువైన 25 కిలోల దాణామతాన్ని (టిఎంఆర్)ను 60 శాతం సబ్సిడీతో రూ.162.50 అందించనున్నట్లు తెలిపారు. అనంతరం రికార్డులు పరిశీలించి సిబ్బందితో సమావేశం నిర్వహించిన వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వైద్యాధికారులు డాక్టర్ హజరత్, డాక్టర్ చంద్ర శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



హరితను అభినందిస్తున్న ప్రిన్సిపల్

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

ఒంగోలులోని సెయింట్ జేవియర్స్ పాఠశాలలో జిలా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌లో చీమకుర్తి ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని బి.హరిత ప్రథమ బహుమతిని సాధించింది. హరిత సాఫ్ట్‌యాప్ థీమ్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ చేతుల మీదుగా బహుమతి అందుకుంది. ఈ సందర్భంగా గురుకుల బాలికల పాఠశాలలో గురువారం అభినందన సభ నిర్వహించారు. సభలో హరిత, గైడ్ ఉపాధ్యాయురాలు బి. కృష్ణప్రియను పాఠశాల ప్రిన్సిపల్ డి. జయ, ఉపాధ్యాయులు అభినందించారు.

వైసిపి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా గుజ్జుల

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన వైసిపి అనుబంధ సంఘాల అధ్యక్షుల కోటాలో పొదిలి మండలానికి చెందిన వైసిపి మండల మాజీ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డికి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. మండల పరిధిలోని ఏలూరు గ్రామానికి చెందిన సంజీవరెడ్డి గతంలో వైసిపి మండల అధ్యక్షుడిగా పనిచేశాడు. ఆయన సేవలకు గుర్తింపుగా జిల్లా సేవాదళ్అధ్యక్షుడిగా నియమించారు. తనకు ఉన్నతపదవిని ఇచ్చిన ముఖ్యమంత్రికి ఈ సందర్భ:గా సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రైసైకిల్ అందజేత

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన వికలాంగురాలు కరుణకుమారికి దర్శికి చెందిన వెంకటలక్ష్మి పద్మావతి ఏజెంటు అధినేత సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ట్రైసైకిల్‌ను తహశీల్దారు శ్రావణ్‌కుమార్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ వికలాంగులకు అందరూ చేయూత నందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా సిమెంట్ మేనేజర్ వై. శ్రీనివాసరావు, మేనేజరు అనీల్, కొత్తపల్లి సర్పంచి రాము, సాంబశివరావు పాల్గొన్నారు.

నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లు శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్లు వేలం నిర్వహణా దికారి ఎస్.రామారావు తెలిపారు. కొండపి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 24న జువ్విగుంట క్లస్టర్‌లోని జువ్విగుంట గ్రామం నుంచి 18బేళ్లను వేలానికి అనుంతించినట్లు తెలిపారు. మొదటి రౌండ్‌లో ప్రతి బ్యారన్‌కి 4బేళ్లు చొప్పున అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు తమ పొగాకు అమ్మకానికి వీలుగా వాళ్ల క్లస్టర్ తేది నాటికి బేళ్లను సిద్ధంగా ఉంచుకోవాలలన్నారు.కొండపి వేలం కేంద్రం పరిధిలో మొత్తం 9 క్లస్టర్‌లలలో 45 గ్రామాలు ఉన్నట్లు తెలిపారు. వేలం కేంద్రం పరిధిలో మొత్తం రైతులు 3,964 మంది రైతులు, 2,772 బ్యారన్లు ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన విస్తీరణం 64,17 హెక్టార్లు ఇవ్వగా రైతులు 72.52 హెక్టార్లులలో పొగాకు మొక్కలు నాటినట్లు తెలిపారు. కొండపి వేలం కేంద్రంలో బోర్డు 9.92 మిలియన్ల కిలోల పొగాకు అనుమతి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. రైతులు 11 మిలియన్ కిలోల పొగాకును పండించినట్లు ఆయన తెలిపారు

'పది' విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

కనిగిరి : స్థానిక నారాయణ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పదవతరగతి పరీక్షలు కీలకమని తెలిపారు. నారాయణ విద్యాసంస్థలలో అందించే సాంకేతికతోకూడిన విద్యను అందిపుచ్చుకొని విద్యార్థులు మ ఫలితాలు సాధించాలన్నారు. ప్రతిభను చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎస్ఐ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థులు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఎజిఎం పెద్దిరెడ్డి, రీజనల్ ఇన్‌ఛార్జి విజయలక్ష్మి,ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు అభినందనలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాల పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన ఆర్‌టిసి బస్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హామీ ఇవ్వడం పట్ల ఆర్యవైశ్య ప్రముఖులు తొంమ్మండ్రు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి బొగ్గరపు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. దోర్నాలలోని అమ్మవారి దేవస్థానంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దోర్నాలలో బస్టాండ్ లేని కారణంగా శ్రీశైలం వేళ్లే వివిధ రాష్ట్రాల భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు తెలిపారు. మంత్రి సురేష్ ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దోర్నాలలో ఎకరం విస్తీర్ణంలో రూ.4 కోట్ల వ్యయంతో ఆర్‌టిసి బస్టాండ్ నిర్మాణానికి హామీ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు రావికింది సుబ్బారావు, పర్చూరి సీతారామయ్య, పెరుమాళ్ల శ్రీను, రావికింది సత్యం, ఆర్ఎస్.గుప్త, గజవల్లి శేఖర్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమం ఈనెల 20 నుండి మార్చి 2వ వరకూ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో పర్యవేక్షణాధికారి డాక్టర్ ఎస్.సుబ్బారెడ్డి, సెబ్ ఆఫీసులో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ రాగమయి, సెబ్ సబ్ ఇన్స్పెక్టర్ పద్మజ, ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాశిం మాదక ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమానికి సంబంధించి వాల్‌పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మాదర ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమం నిర్వహించడం అభినందనీయంని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె నాయకులు పాల్గొన్నారు.

వైసిపిలో భగ్గుమన్న విభేదాలు

- తనపై చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలపై అరుణను ప్రశ్నించిన అశోక్‌బాబు
- డాక్టర్ వెంకయ్య, అశోక్ బాబు గ్రూపుల మధ్య తోపులాట
- ఇరు గ్రూపులను చెదరగొట్టిన పోలీసులు



బొడ్డపాటి అరుణతో మాట్లాడుతున్న అశోక్‌బాబు



ఇరుగ్రూపులను చెదరగొడుతున్న పోలీసులు

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి నియోజకవర్గ వైసిపిలో గ్రూపుల విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. వైసిపి కొండపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి డాక్టర్ మాదాసి వెంకయ్య, ప్రస్తుత ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు వర్గీయుల మధ్య విభేదాలకు కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణ నివాసం వేదికగా మారింది. వరికూటి అశోక్ బాబు అరుణ నివాసానికి వెళ్లడంతో ఇరువర్గాల మధ్య జరిగిన తోపులాట తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.
మూడు రోజుల క్రితం కొండపిలో డాక్టర్ మాదాసి వెంకయ్య వర్గీయులు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబునుద్దేశించి ఒక అమ్మకు.. అబ్బకు పుట్టిన వాడివైతే రా తేల్చుకుందాం. డబ్బు తీసుకోకుండా పనిచేశామని మేము నిరూపిస్తాం. దమ్ముంటే రా.. అంటూ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ నేపథ్యంలతో వరికూటి అశోక్ బాబు గురువారం టంగుటూరులోని బొడ్డపాటి అరుణ నివాసానికి వెళ్లి రాజకీయంగా నన్ను ఎలాగైనా ఎదుర్కోండి. నా వ్యక్తిగత విషయాలు ఎందుకని అరుణను ప్రశ్నిస్తుండగానే ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు వాదోపవాదాలు చేసుకుంటుండగానే అరుణ నివాసంలోని కుర్చీలు, పూల కుండీలు చెల్లా చెదురుగా పడిపోయాయి. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేశారు. శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా, పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను అక్కడినుండి తరిమికొట్టారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో డాక్టర్ మాదాసి వెంకయ్య, వరికూటి అశోక్ బాబు వర్గీయులు విలేకర్ల సమావేశాలు పెట్టి మరి ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-ముండ్లమూరు



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీడీ పద్మజ

మండల పరిధిలోని శింగన్నపాలెంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న పనులకు ఏపీడీ పద్మజ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ వేసవిలో ఉపాధి పనులు మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో ప్రారంభించాలన్నారు. కూలీల సంఖ్యను పెంచి రోజు వారీ రూ.250 గిట్టుబాటు అయ్యేలా పనులు కల్పించాలన్నారు. పని ప్రదేశంలో తాగునీరు నీడ, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం ఎన్‌ఆర్ఇజిఎస్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు ,టిఎలు ఉపాధి పనులను పర్యవేక్షించి ఎలాంటి వినీతి జరుగకుండా చూడాలన్నారు. హాజరును ఎప్పటికపుడు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎపిఒ కొండయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు రూతమ్మ, సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



విసిహెచ్. వెంకటేశ్వర రెడ్డి



పిల్లబోయిన వెంకటేశ్వర్లు

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

యుటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా విసిహెచ్. వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పిల్లబోయిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి, హైమావతి, కోశాధికారిగా కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడిగా ప్రభాకర్ రావు, గౌరవ సలహాదారులుగా సుధాకర్‌రావు, గురుస్వామి, నారాయణ, ప్రేమమ్మ, సిపిఎస్ కన్వీనర్‌గా షేక్ మునీర్ బాషా, మండల కార్యదర్శిగా గౌతంబాబు, సభ్యులుగా డిపి. మస్తాన్, పొదిలి వెంకటేశ్వర్లు, పాండురంగ స్వామి, రామచంద్రారెడ్డి, శ్రీనివాస నాయక్, ఎంఎన్ వెంకటేశ్వర్లు, బాల రంగయ్య, షేక్ అమీర్‌బాషా, కావేటి వెంకటేశ్వర్లు, జయరాంరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి. ప్రభాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థి మిగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పోక్కిరెడ్డి బాబురెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెన్నా వెంకటరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.శ్రీరాములు సీనియర్ నాయకులు నారు సురేష్ రెడ్డి, జి. రాఘవరామిరెడ్డి, వెన్న కాశిరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలను వక్రీకరించడం సరికాదు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

వాస్తవాలను వక్రీకరించడం ఎంత మాత్రం సరికాదని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగగార్జునరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని పత్రికల్లో (ప్రజాశక్తి కాదు) టిడిపి నేత పట్టాభిని కొట్టారని తప్పుడు కథనాలు రావడం దారుణమన్నారు. పాత ఫొటోలను... తాజాగా జరిగిన ఘటన అంటూ చూపడాన్ని తప్పుబట్టారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే... జనంలో ఆ పత్రికలు మనుగడ సాగించలేవన్నారు. ప్రజలకు... ప్రభుత్వానికి వారదిగా పత్రికలు నిలవాలన్నారు. వక్రీకరించి కథనాలు వెలువరించే పత్రికలను తాము బహిష్కరిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఇకెవైసి చేయించుకోవాలి : ఎఓ

పిసిపల్లి : రబీ సీజన్ 2022-23లో పంటలకు ఇ-క్రాప్ నమోదు చేయించుకున్న రైతులు తప్పని సరిగా ఇకెవైసి చేయించుకోవాలని ఎఓ జి. వెంకట స్వామి తెలిపారు. మండలంలో 1250 ఎకరాలకు సంబంధించిన 368 మంది రైతులు ఇకెవైసి పూర్తి చేయించుకోవాల్సి ఉందన్నారు. గుంటుపల్లిలో 200 మంది, పేదఅలవలపాడులో 88 మంది, నేరేడుపల్లి 45 మంది, పేదఇర్లపాడులో 21మంది మొత్తం 368 మంది రైతులు ఇకెవైసి చేయించుకోవాల్సి ఉందన్నారు. రైతులు సమీపంలోని రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించి ఇకెవైసి పూర్తి చేసుకోవాలన్నారు. ఇకెవైసి చేయించుకోకపోతే ప్రభుత్వం పథకాలు, రైతు భరోసా, పంట నష్టం బీమా వర్తించవని తెలిపారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ముస్లిం మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. 9వ వార్డులో పంఠాన్ ఇబ్రహీం నివాసంలో పట్టణ ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ ముస్లింలను వైసిపి ప్రభుత్వం కరివేపాకులా వాడుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రానుందని, అన్ని వర్గాల ప్రజల నుంచి పెరుగుతున్న ఆదరణ అందుకు నిదర్శనమన్నారు. ముస్లిం వర్గానికి తాను అండగా నిలబబడతానని భరోసా ఇచ్చారు. ముస్లింలు టిడిపి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు ● చీరాల మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు శిక్షణ కార్యక్రమాలు

ప్రజాశక్తి-చీరాల

శాసనమండలి ఎన్నికలను అధికారులందరూ సమిష్టి కృషితో సమర్థవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలని, ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారుల విధులు అత్యంత కీలకమైనవి అని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. గురువారం చీరాల పురపాలక సంఘం కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల విధులపై ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు జరిగాయి. ఎన్నికలలో బ్యాలెట్ బాక్సుల నిర్వహణపై అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. పిఒల విధులు, పోలింగ్ సామగ్రి, ఎన్నికల ముందు నిర్వహించాల్సిన ప్రక్రియ, బ్యాలెట్ బాక్సులు సీజ్ చేసే విధానంపై అధికారులు అవగాహన పెంచుకోవాలన్నారు. బ్యాలెట్ పత్రాల వినియోగం, డిక్లరేషన్ ప్రక్రియ చాలా ముఖ్యమన్నారు. ఎన్నికలలో పిఒలు బాధ్యతగా వ్యవహరించాల్సిన తీరుపై ఆయన అవగాహన కల్పించారు. ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని 13 మండలాలలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలననుసరించి పిఒలు, ఏపిఒలు విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. ఎన్నికల సామగ్రి తరలించడంలోనూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్సుల వినియోగం, ఎన్నికలలో బ్యాలెట్ పత్రాల వినియోగం, డిక్లరేషన్ ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. టెండర్ బ్యాలెట్ వంటి అంశాలపై అధికారులు అవగాహన కలిగివుండాలన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల సామగ్రి తరలింపు, ఎన్నికల తదుపరి బ్యాలెట్ బాక్సులు అత్యంత భద్రతల మధ్య తరలించాల్సివుందన్నారు. ఎన్నికల విధి విధానాలపై అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల, బాపట్ల ఆర్‌డిఒలు పి సరోజిని, జి రవీందర్, పిఒలు, ఏపిఒలు తదితరులు పాల్గొన్నారు.


శిక్షణలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు

నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే చర్యలు: కరణం

ప్రజాశక్తి-చీరాల

నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు. చీరాల పురపాలక సంఘ పరిధిలో అగ్నిమాపక కేంద్రం గేటు దగ్గర రైల్వే ట్రాక్ నిమిత్తం మహిళా కళాశాల సమీపంలో నీటి, డ్రైనేజ్ అభివృద్ధి పనులు చేస్తున్నారు. వీటిని అధికారులతో కలిసి గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. 1వ వార్డు లో జరుగుతున్న డ్రైనేజ్ పనులనూ పరిశీలించారు. తదుపరి సర్వేపల్లి మున్సిపల్ ప్రైమరీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి జగనన్న గోరుముద్ద పథకం, పాఠశాలలో మౌలిక వసతులు గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్థానిక సచివాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న దస్త్రాలను పరిశీలించారు. ప్రజలకు సచివాలయం ద్వారా అందే సేవలను నిబద్ధతతో అందించాలని ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ ఏసయ్య, సచివాలయ ఉద్యోగులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం


బాపట్ల జిల్లా వైసీపీలో

పంగులూరు మండలానికి రెండు పదవులు

ప్రజాశక్తి-పంగులూరు

రాబోయే ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని, అధికార వైసిపి జిల్లాలో పార్టీ పదవుల పందేరాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా అద్దంకి నియోజకవర్గంలో నలుగురికి పార్టీ పదవులు కట్టబెట్టారు. అందులో పంగులూరు మండ లానికి రెండు పదవులు వరిం చాయి. మండలానికి చెందిన పులికం కోటిరెడ్డిని బాపట్ల జిల్లా వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షులు గా, జంపాని రవిని బాపట్ల జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా నియమించారు. పులికం కోటిరెడ్డి గతంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా పనిచేశారు. ఆయన తల్లి పులికం సుబ్బులు ముప్పవరం గ్రామ సర్పంచ్ కావడంతో ఆ బాధ్యతలు మొత్తం ఆయనే చూశారు. తరువాత కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులుగా పనిచేసి మంచి గుర్తింపు పొందారు. తరువాత అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. ఇటీవల జాగర్లమూడివారిపాలెం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా కూడా పని చేశారు. రాజకీయ అనుభవంతో పాటు, పరిపాలన అవగాహన కూడా ఉండటంతో పార్టీలో సీనియర్ నాయకులుగా కొనసాగుతున్నారు. ఆయనకు ఇప్పుడు వైసిపి జిల్లా పదవిని అప్పగించింది. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన జంపాని రవి, అనతి కాలంలోనే పంగులూరు మండలంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుడుగా ఎదిగాడు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగానే మండలంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తరువాత అద్దంకి తాలూకా కాంగ్రెస్ పార్టీ చైర్మన్‌గా ఎన్నికయి, కాంగ్రెస్ పార్టీకి చేదోడువాదోడుగా నిలిచారు. తరువాత అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం వైసిపి సీనియర్ నాయకులుగా పని చేస్తున్నారు. పులికం కోటిరెడ్డికి, జంపాని రవికి, పార్టీ జిల్లా స్థాయి పదవులు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి తమ సేవలను గుర్తించి జిల్లా పదవులు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణ చైతన్యకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.


పులికం కోటిరెడ్డి, జంపాని రవి


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

ఎమ్మెల్యే గొట్టిపాటి ఆశీర్వాదం

ప్రజాశక్తి-అద్దంకి

తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు, క్లస్టర్-8 ఇన్‌ఛార్జి కుందారపు రామారావు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ బుధవారం హాజరయ్యారు. కాబోయే నూతన వధూవరులు కృష్ణతేజ, రమ్యలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలోని 9వ వార్డు మాజీ కౌన్సిలర్ కంచర్ల సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. బల్లికురవ మండలం గొర్రెపాడు గ్రామంలో మక్కెన పున్నయ్య కుమారుని వివాహం పురస్కరించుకొని హాజరై వరుడు శ్రీనివాసరావును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయవాడలోని అయాన కన్వెన్షన్‌లో నరసాయపాలెం వాసి కామేపల్లి భూపాల్ కుమారుని నిశ్చయ తాంబూలాల వేడుకకు శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, జిల్లా డెయిరీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్యలు హాజరై కాబోయే నూతన వధూవరులు మనుదీప్, శ్వేతలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.


శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

సులభ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-నిజాంపట్నం

నిజాంపట్నం బస్టాండ్ సెంటర్లో ప్రయాణికుల సౌకర్యార్థం సులభ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులను పరిష్కరించుటకు తమ వంతు కృషి చేస్తున్నామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సోదరుడు మోపిదేవి వెంకట హరినాథ్ బాబు అన్నారు. గురువారం నిజాంపట్నం బస్టాండ్ సెంటర్లో సులభ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేసి మోపిదేవి సోదరుడు మాట్లాడారు. సులభ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు నిధులను కేటాయించి త్వరితగతిన సమస్య పరిష్కరించారని పేర్కొన్నారు. జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ నిజాంపట్నం బస్టాండ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా సులభ కాంప్లెక్స్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో వచ్చిన ప్రజలను ఎటువంటి ఇబ్బందులు పడకూడదని మోపిదేవి వెంకట రమణారావు మండల కేంద్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాజర్ ఖాన్, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నా శ్రీనివాసరావు, గ్రామపెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

రేపు అద్దంకిలో స్క్రీనింగ్ క్యాంపు

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి భవిత కేంద్రం, సమగ్రశిక్ష బాపట్ల వారి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ శనివారం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సంబంధించిన మెడికల్ అస్సెస్మెంట్ స్క్రీనింగ్ క్యాంపు అద్దంకి గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్‌లోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న పాత ఎంపిడిఒ ఆఫీస్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ పివి రాఘవరావు తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి జరిగే ఈ క్యాంపునకు అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె పంగులూరు, కొరిశపాడు మండలాలకు చెందిన 6 నుంచి 16 సంవత్సరాల లోపు విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావాలని ఎంఇఒ పేర్కొన్నారు. ఈ క్యాంపులో ప్రత్యేక వైద్యులచే విద్యార్థులకు వైకల్యం నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు వినికిడి యంత్రాలు, శారీరక వైకల్యం ఉన్నవారికి వీల్ ఛైర్స్, ట్రైసైకిల్స్, రోలేటర్స్, బుద్ధి మాంద్యం ఉన్న వారికి ఎంఆర్ కిట్స్, దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు బ్రెయిలీ కిట్స్, మొదలగు ఉపకరణాలు అందజేస్తారు. ఈ క్యాంపునకు వచ్చే విద్యార్థులు సదరం ద్వారా తీసుకున్న వైకల్యం ధ్రువీకరణ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఫొటోస్టాట్ కాపీలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలని కోరారు. పూర్తి వివరాలకు మండల భవిత కేంద్రాలలోని ఉపాధ్యాయులను సంప్రదించాలని మండల విద్యాశాఖాధికారి పివి రాఘవరావు తెలిపారు.

నెలాఖరుకు గృహ నిర్మాణాలు పూర్తి: హౌసింగ్ పీడీ

ప్రజాశక్తి-పంగులూరు

వారం వారం తనిఖీల్లో భాగంగా గురువారం పంగులూరులోని జగనన్న లేఔట్లను హౌసింగ్ పిడి, మండల స్పెషల్ ఆఫీసర్ జెవి ఎస్ఆర్‌కెవి ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంగులూరు సచివాలయం–2ను సందర్శించి జగనన్న లేఔట్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ నెలాఖరుకు గృహ నిర్మాణాలు పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా మండలంలోని జనకవరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను, మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. అనంతరం చెత్త నుంచి సంపద కేంద్రం సందర్శించారు. అనంతరం మండలం ప్రాథమిక పాఠశాలలో సందర్శించి రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ టి కిషోర్ కుమార్, గ్రామ సెక్రెటరీ లామ్ సునీత, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అనంతలక్ష్మి, పద్మావతి, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఆంజనేయులు

మంటెక్స్ బాల్ క్రికెట్‌లో

ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బాపట్ల

తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో జరిగిన 12వ జాతీయ మాంటెక్స్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రన్నర్‌గా నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు గురువారం విలేకరులకు తెలిపారు. గుహ క్రికెట్ టోర్నమెంట్ విజేతలైన క్రీడాకారులను ఆయన అభినందించారు. కార్యక్రమం కార్యక్రమంలో కళాశాల పిడి రామారావు, ఎకనామిక్స్ అధ్యాపకులు కే శ్రీకాంత్, తెలుగు భాగం అధ్యాపకులు సుబ్బారావు విజేతలను అభినందించారు.

సమరశీల పోరాటాల 'కోటయ్య'

- పొగాకు రైతాంగ ఉద్యమానికి ప్రాతినిధ్యం
- ప్రజా సంఘాల నిర్మాణంలో కీలకపాత్ర
- నేడు పమిడి కోటయ్య 3వ వర్ధంతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమరశీల పోరాటాలకు కేరాఫ్ అడ్రస్‌గా కమ్యూనిస్టు సీనియర్ నాయకులు పమిడి కోటయ్య ముందు వరుసలో నిలుస్తారు. పొగాకు రైతాంగ ఉద్యమానికి నాయకత్వం వహించి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేశారు. ప్రజా సంఘాలను నిర్మించటం లో కీలక పాత్ర వహించి ఎందరో నాయకులకు స్ఫూర్తిగా నిలిచారు. పమిడి కోటయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలు, రైతాంగ ఉద్యమానికి అందించిన సేవలపై ప్రత్యేక కథనం..



పమిడి కోటయ్య (ఫైల్)

టంగుటూరు మండలం, పొందూరు గ్రామంలో పమిడి కోటయ్య 1934లో జన్మించారు. హైస్కూలు స్థాయి నుంచి కమ్యూనిస్టు భావజాలాన్ని కలిగి పార్టీ కోసం పనిచేశారు. పమిడి కోటయ్య భార్య శేషమ్మ కాగా, ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్ఎస్ఎల్‌సి చదివిన పమిడి కోటయ్య ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పలు కీలక పదవులు నిర్వహించారు. లావు బాలగంగాధరరావు ప్రోత్సాహంతో పమిడి కోటయ్య మకాన్ని పొందూరు నుంచి ఒంగోలుకి మార్చారు. 1949లో పమిడి కోటయ్య కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. 1953లో కొప్పోలులో జరిగిన ఒంగోలు తాలూకా మహాసభలో కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1948-51 ఎమర్జెన్సీ కాలంలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉన్న సమయంలో నల్లమల అటవీ ప్రాంతానికి పమిడి కోటయ్య వెళ్ళారు. ఎమర్జెన్సీ ముగిసిన తరువాత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం విశేష సేవలందించారు. 1956లో గుంటూరు జిల్లా మహాసభ జరగగా, జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1964లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చీలిక ఏర్పడినప్పుడు ముఖ్యులందరూ సిపిఐ వెంట వెళ్ళిపోగా పమిడి కోటయ్య ఒక్కరే సిపిఎం పక్షాన నిలబడ్డారు. అనంతర కాలంలో బయటకు వెళ్ళిన నాయకులను తిరిగి సిపిఎం పార్టీలోకి తీసుకొచ్చేందుకు ఎనలేని కృషి చేశారు. 1978-1990 వరకు ప్రకాశం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. ఆ కాలంలో విద్యార్థి, యువజన, రైతు, వ్యవసాయ కార్మికులు పక్షాన నిలిచి అనేక మ ంది కొత్త వారిని పార్టీ కార్యకర్తలను తయారు చేశారు.

పొగాకు ఉద్యమంలో కీలక పాత్ర

పమిడి కోటయ్య పొగాకు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 1979లో తుఫాన్ వచ్చి పొగాకు బేర్నీలు ధ్వంసమైనప్పుడు రైతుల పక్షాన నిలిచి అప్పటి సిపిఎం పార్లమెంట్ సభ్యులు, పొగాకు బోర్డు సభ్యులు జ్యోతిర్మయి బస్‌ను ఈ ప్రాంతానికి తీసుకొచ్చి రైతాంగాన్ని ఓదార్చటంతో పాటు ఆయన ద్వారా పార్లమెంట్‌లో పోరాటం చేయించారు. పొగాకు బోర్డు పరిహారం కంపెనీలకు ఇవ్వాలని చూస్తే రైతులకు పరిహారం అందించేలా పోరాటం చేశారు. రైతాంగ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ప్రకాశం జిల్లాలో ప్రజా సంఘాల నిర్మాణంలో పమిడి కోటయ్య విశేష సేవలు అందించారు. పమిడి కోటయ్య 2020 ఫిబ్రవరి 23న తుది శ్వాస విడిచారు.



బాలినేనికి కృతజ్ఞతలు తెలుపుతున్న మాధవి

వైసిపి మహిళా అధ్యక్షురాలిగా మాధవి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా తమ్మినేని మాధవిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కమిటి నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మాధవి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని గురువారం లాయర్‌పేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించినందుకు గాను ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ తనకు పదవి వచ్చేందుకు సహకరించిన పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత, పార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనను మహిళా అధ్యక్షురాలిగా నియమించారని పేర్కొన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో వైసిపి తిరిగి అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసిన వారిలో తమ్మినేని మాధవితో పాటు కార్పొరేటర్లు తాడి కృష్ణలత, పెద్దిరెడ్డి నియంతకుమారి, వేమూరి భవాని, మహిళా నేతలు పల్లా అనురాధ, బైరెడ్డి అరుణ, బేతపూడి రాజేశ్వరి, విజయలక్ష్మీ, మరియమ్మ, గృహలక్ష్మీ, అంజలి, టి పద్మావతి ఉన్నారు.



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మోపిదేవి వెంకటరమణారావు

సచివాలయ భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నగరం

మండల పరిధిలోని సిరిపూడి గ్రామంలో గురువారం నూతన సచివాలయ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని భూమిపూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా త్వరగా పూర్తి చెయ్యాలన్నారు. భవన నిర్మాణానికి 40 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకష్ణయ్య, జెడ్పిటిసి నాగమణి, గ్రామ సర్పంచ్ ఉదయలక్ష్మి, ఎంపీటీసీ నాంచారమ్మ, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపతిరెడ్డి, మాణిక్యరావు, వెంకటేశ్వరరావు, గోపి పాల్గొన్నారు. మండలంలోని పమిడిమర్రు గ్రామంలో ఎఆర్ టి ఆక్వా ఉత్పత్తి మరియు చేపల పెంపకం కేంద్రాన్ని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకష్ణయ్య, జడ్పిటిసి నాగమణి, గ్రామ సర్పంచ్, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరయ్య, నిరీక్షణరావు పాల్గొన్నారు.



సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆయన తనయుడు శిద్దా సుధీర్‌కుమార్ గురువారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

- ప్రజాశక్తి, ఒంగోలు సబర్బన్

నేటి బాలమేధావులే రేపటి శాస్త్రవేత్తలు

ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు ● అంగరంగ వైభవంగా జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల,

నేటి బాల మేధావులే రేపటి శాస్త్రవేత్తలు. విద్యార్థి దశ నుంచే వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ కె శ్రీనివాసులు అన్నారు. గురువారం బాపట్ల పబ్లిక్ స్కూల్లో జిల్లా విద్యా శాఖ ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులు ఎంతగానో ఆకర్షించాయి. బాపట్లలోని వివిధ పాఠశాలల విద్యార్థులంతా ప్రదర్శనలోని ప్రాజెక్టు లను తిలకించేలా అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు తయారు చేసిన 135 ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. ఆయా పాఠశాలల్లో విద్యా ర్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆయన పరిశీలిం చారు. ప్రాజెక్టుల ద్వారా కలిగే ప్రయోజనాలపై విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు వేస్తూనే వారి పరిజ్ఞానాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం పెరగాలి

ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమం లో ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం అలవడితేనే విజ్ఞానం మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులలో నైపుణ్యాలను వెలికితీయడానికి ఉపాధ్యాయులు నిరంతరం వారిలోని సృజనాత్మకతకు పదును పెంచేందుకు కృషి చేయాలన్నారు. చదువుకున్న అంశాలు ప్రయోగాల ద్వారా నిజజీవితంలో కలిగే ప్రయోజనాలు విద్యార్థులు తెలుసుకునే విధంగా తీర్చి దిద్దారన్నారు. ప్రయోగాల ద్వారా విద్యార్థుల మేధో శక్తి, విజ్ఞానం మరింతగా అభివృద్ధి చెందుతాయ న్నారు. అలాంటి వారిని మరింత ప్రోత్సహించాలని అన్నారు. బాపట్ల జిల్లా ఏర్పడ్డాక తొలిసారిగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని సూచించారు. ప్రదర్శనలు తిలకించడం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం, సృజనాత్మకత వెలుగు చూస్తుందన్నారు. బాపట్ల జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టులు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతులు సాధించే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దాలన్నారు.



విద్యావైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు

జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్, హెల్త్ అండ్ క్లీన్లీనెస్, సాఫ్ట్‌వేర్ యాప్స్, వాతావారణ ప్రతికూల పర్యావరణ మార్పులు, మ్యాథమెటిక్స్ మోడలింగ్ అంశాల ఆధారంగా విద్యార్థులు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పాఠశాల, మండల స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులను జిల్లా స్థాయి ప్రదర్శనలో అవకాశం కల్పించామన్నారు. పదిమంది నిష్ణాతులైన శాస్త్రవేత్తలను న్యాయ నిర్ణయితలగా నియమించామ న్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి పంపుతామన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో నైపుణ్యా లను వెలికితీయడానికి నిష్ణాతులైన వారితో మూ డంచెల ఎంపిక విధానాన్ని అమలు చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ కిరణ్ కుమార్, ఎంఈఒ నాగేశ్వరరావు, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి సాదిక్, మండల విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తాము రూపొందించిన ప్రాజెక్టు గురించి ఇన్‌ఛార్జి కలెక్టర్‌కు వివరిస్తున్న విద్యార్థులు